ANDHRA JYOTI, VIJAYAWADA Regd; No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones: 74212, 7434

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

123207

సంపుటి 15
సంచిక 149

విజయవాడ, డిసెంబరు 1, 1974 ఆదివారం

6 పేజీలు
25 పైసలు

సినిమాథియేటరులో ప్రసవం

జూనాగఢ్, నవంబర్ 30— ఇక్కడకు 150 కిలోమీటర్ల దూరంలోగల ఉనాలో, ఒక యువతి నిన్న సినిమా చూడడానికి వెళ్ళింది. నింటుచూలాలైన ఆమె, థియేటరులోనే క్షేమంగా ప్రసవించింది. తల్లిని, బిడ్డను ప్రక్కనే వున్న క్యాబిన్‌లోకి మార్చి ఆ తర్వాత ఆసుపత్రిలో చేర్చారు.

68 సంవత్సరాలుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారశింహలేహ్యం (రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు)
సాలామిశ్రీ, సపేదామిశ్రీ, రజితము, కుంకుమపువ్వు మొదలైన అనేక వస్తువులుదాయము. అన్నివిధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పరుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమయినది.
220 గ్రా॥ డబ్బా రు. 6-75. పోస్టేజీ అదనము
పి.శి.ఏ.అండ్‌కో, పెరిదేపి, ప్రకాశం జిల్లా
పెద్ద క్యాట్లాగు, వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు జవ్వబడును

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య తిరిగి వాణిజ్య ఒప్పందం: ఢిల్లీలో సంతకాలు

డిసెంబరు ఏడవ తేదీనుంచి నిషేధం తొలగింపుకు ఉభయ దేశాల అంగీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 30— పరస్పర వాణిజ్యంపై అదేక్షణం వున్న నిషేధాన్ని తొలగించే ఒప్పందంపై ఇండియా, పాకిస్తాన్ నేడు ఇక్కడి సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం కింద వీలయినంత త్వరగా వాణిజ్య ప్రతినిధి వర్గాల రాకపోకలు తిరిగి ప్రారంభమవుతాయి.

ఒప్పందంపై పాకిస్తాన్ వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ ఇజాజ్ అహ్మద్ నాయక్, ఇండియా వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ వై. టి. షా నాలుగు రోజులపాటు జరిగిన చర్చల అనంతరం నేడు సంతకాలు చేశారు.

డిసెంబరు ఏడవ తేదీనుంచి వాణిజ్యం పైనగల ఆంక్షలను తొలగించడానికి అవసరమైన చర్యలు గైకొనాలని ఉభయదేశాలు అంగీకరించాయి.

రెండు దేశాలలో ఎప్పటికప్పుడు అమలులోవున్న విదేశ మారక ద్రవ్యం నియంత్రణల మేరకు యథేచ్ఛగా మార్చుకొనడానికి అవకాశంగల కరెన్సీలో వ్యాపారం జరిగేందుకు వీలుగా ఒప్పందం కుదిరింది.

ఉభయదేశాల ప్రతినిధివర్గాలు ఈ నెల 26 వ తేదీనుంచి ఇక్కడ చర్చలు జరుపుతున్నాయి.

'ప్రధానితో చర్చలు అనవసరం'—
—శ్రీ జె. పి. ప్రకటన

ప్రత్తి, ఇంజనీరింగ్ సామగ్రి, జనపనార, ఇనుము ఖనిజం, రైల్వే పరికరాలు, విద్యుత్, తేయాకు మున్నగువాటిలో చెంతనే వాణిజ్యం ప్రారంభించడానికిగల అవకాశాలను ఈ ప్రతినిధివర్గాలు పరిశీలించాయి.

ఇండియా తరఫున వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ వై. టి. షా పాకిస్తాన్ తరఫున పాక్ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ అజాజ్ అహ్మద్ నాయక్ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఉభయ దేశాల మధ్య క్రమక్రమంగా సంబంధాలు మెరుగుకావడానికి ప్రస్తుత ఒప్పందం ప్రాతిపదికగా నేడు పత్రాంపై సంతకాలు జరిగాయి. నేడు సంతకాలు జరిగిన ఒప్పందం నేటినుంచి అమలులోకి వస్తుంది.

ఒప్పందంలో విషయాల ప్రకారం ఉభయ దేశాలమధ్య ఈ వాణిజ్య ఒప్పందం త్వరలో రూపొందుతుంది. అందుకనుగుణంగా భారత ప్రతినిధివర్గం జనవరి మొదటివారంలో పాకిస్తాన్ వెళుతుంది

వాణిజ్యం, సంకేతాల వ్యవహారాలపై ప్రపంచ దేశాల సభ కర్తవ్యాల మేరకు భారత-పాకిస్తాన్‌ల వాణిజ్యం రెండు మిత్ర దేశాలమధ్య కొనసాగే రీతిలోనే జరుగుతుంది.

మరొక విధంగా నిర్ణయాలు జరగక పోతే, ప్రారంభంలో రెండు దేశాలమధ్య వాణిజ్యం ప్రభుత్వాలమధ్య లేక ప్రభుత్వ వాణిజ్య సంస్థలమధ్యనే జరుగుతుంది.

తక్షణమే ప్రారంభించవలసిన వాణిజ్యం విషయంలో విపరీతాలను రూపొందించడానికి ఉభయ దేశాల నిపుణులు వచ్చే నెల సమావేశమవుతారు.



విజయవాడలో రంజీట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌కి ప్రారంభోత్సవంచేసిన జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్‌ను, టాస్ వేస్తున్న ఆంధ్రటీము కెప్టెన్ రామ్‌ప్రసాద్‌ను, హైదరాబాద్ టీము కెప్టెన్ జయసింహను ఫొటోలో చూడవచ్చు

ఆంధ్ర జట్టుచే మొదటి ఇన్నింగ్సులో వికెట్ నష్టానికి 22 పరుగులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 30— ఆంధ్ర, హైదరాబాద్ జట్టుమధ్య నేడిక్కడి మునిసిపల్ స్టేడియం గ్రౌండ్సులో ప్రారంభమైన రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో నేడు ఆట ముగిసే వేళకు ఆంధ్ర జట్టు మొదటి ఇన్నింగ్సులో వికెట్ నష్టానికి 22 పరుగులు చేసింది. అంతకుముందు హైదరాబాద్ జట్టు ఎనిమిది వికెట్లకు 278 పరుగులు చేసింది. జయసింహ సెంచరీ చేశాడు.

హైదరాబాద్ జట్టు మొదటి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన పిదప ఆంధ్ర జట్టు ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా కెప్టెన్ రామ్‌ప్రసాద్, శ్రీ ధర్ లు రంగంలోకి ప్రవేశించారు. ఆంధ్ర జట్టు స్కోరులు ఏమీ చేయకముందే శ్రీధర్ వికెట్ పడిపోయింది. శ్రీధర్ స్థానంలో పాత్రుడు వచ్చారు. ఆట ముగిసే వేళకు ఆంధ్ర జట్టు వికెట్ నష్టానికి 22 పరుగులు చేసింది.

282 పరుగులకు హైదరాబాద్ డిక్లేర్

విజయవాడ, నవంబరు 30— ఆంధ్ర-హైదరాబాదు జటుమధ్య నేడిక్కడ ప్రారంభమైన రంజీట్రోఫీ పోటీలో హైదరాబాదు టీ విరామ సమయం తర్వాత గంటకు 8 వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసి డిక్లేర్ చేసింది.

జయసింహ సెంచరీ

లంచ్ విరామ సమయానికి హైదరాబాదు జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 74 పరుగులు మాత్రం చేసింది. హైదరాబాదు బ్యాట్స్‌మెన్ స్వేచ్ఛగా స్కోరు చేయడానికి ఆంధ్ర బౌలర్లు ఏమాత్రం అవకాశమివ్వలేదు.

లంచ్ వేళకు హైదరాబాదు కెప్టెన్ జయసింహ పది పరుగులతోను, నాగేందర్ అహమ్మద్ ఇంకా ఒక్క పరుగు కూడా చేయకుండా ఆడుతున్నారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్‌కు రెండు జట్టులలోని క్రీడాకారులను కెప్టెన్‌లు జయసింహ, బి. రామ్‌ప్రసాద్‌లు పరిచయం చేశారు.

గ్రౌండ్ చుట్టూ పెద్ద ఎత్తున షామియానాలు ఏర్పాటుచేశారు. కాని, తూర్పువైపు భాగం అంతా ఖాళీగానే వున్నది. ఇందుకు పర్కింగ్‌దే కారణం. భారత జట్టు కెప్టెన్ పటౌడీరాకపోవడంకూడా కొన్నికారణాలు.

ఆట చూడడానికి టికెట్ కొరదుకన్నా సైకిల్‌స్టాండు టికెట్ ఖరీదు ఎక్కువని వినిపిస్తున్నది. సైకిల్‌కు పావలా వసూలు చేస్తున్నారు.

కావేరీ జలాల ఒప్పందం ముసాయిదాపై చిక్కులు

—శ్రీ కరుణానిధి ప్రకటన

మద్రాసు, నవంబరు 30— కావేరీజలాల వివాదంపై ఒక ఒప్పందంయేద, ముసాయిదా రూపొందించడంలో తలమునకలవుతున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడర్కడ చెప్పారు.

ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, వివాదంలో సంబంధం వున్న మూడు రాష్ట్రాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను దృష్టిలో వుంచుకొని, కేంద్రం ఒక ఒప్పందం ముసాయిదా తయారుచేసి మూడు రాష్ట్రాల అంగీకారానికి పంపుతుందని శ్రీ కరుణానిధి తెలిపారు.

ఒప్పందంపై సంతకాలకు కర్ణాటక, కేరళ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశం మళ్ళీ జరగవచ్చునని ఆయన చెప్పారు. చర్చలు ధోరణిపట్ల తాను సంతృప్తి చెందానని, అంగీకారానికి చేరుకొనగానే తదు చర్చలు జరిగాయని తమిళనాడు ముఖ్యమంత్రి తెలియజేశారు.

స్థిరీకరించిన ఆయకట్టుకు నీరు విడుదల గ్యారంటీ పుండడం, నీటి వాడకాన్ని పొదుపు చేసేందుకు వీలుగా ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికం చేయడం, ఆ విధంగా పొదుపు చేసిన నీటిని మూడు రాష్ట్రాలు వినియోగించుకోవడం, కావేరిలోయ సంస్థ అనే పేరుతో కేంద్ర సంస్థను ఏర్పాటు చేయడం అనే నాలుగు ప్రతిపాదనల ఆధారంగా చర్చలు జరిగినట్టు శ్రీ కరుణానిధి చెప్పారు.

ఢిల్లీలో అధికారుల ప్రయత్నాలు

న్యూఢిల్లీ, నవంబర్ 30— కావేరీ జలాలపై ఒప్పందం ముసాయిదా రూపొందించడానికి తమిళనాడు, కర్ణాటక, కేరళ ప్రభుత్వ అధికారులు నేటి తెల్లవారుదూమున శరకు ప్రయత్నిస్తూనే వున్నారు.

మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విన్న కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం అధ్యక్షతన సమావేశమై చర్చలు జరిపిన అనంతరం ఒక అంగీకారం కుదిరినట్లు ప్రకటించారు. కాని ముసాయిదా తయారు కానందున అనుకున్న ప్రకారం సంతకాలు జరగలేదు.

సిరియా, ఇజ్రాయెల్ మధ్య సమితి సేనల గడువు: మరి ఆరునెలలు పొడిగింపు

న్యూయార్క్, నవంబర్ 30— సిరియా-ఇజ్రాయెల్ రంగంలో సమితి పరిశీలకుల బృందం కాల పరిమితిని మరి ఆరు నెలలు అంటే 1975 అక్టోబరువరకు పొడిగించాలన్న తీర్మానాన్ని భద్రతా సంఘం నిన్న ఆమోదించింది.

పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తత పట్ల భద్రతా సంఘం ఆందోళన వెలిబుచ్చుతూ, వివాదాలను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనాలని ఆ వివాదంతో సంబంధంగల దేశాలకు విజ్ఞప్తి చేసింది.

దీనిపై జరిగిన ఓటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా 13 దేశాలు ఓటుచేయగా చైనా, ఇరాక్‌లో ఓటింగ్‌లో పాల్గొనలేదు

సిరియా, ఈజిప్టు, ఇజ్రాయెల్‌లతో చర్చలు జరిపిన వాల్డీమ్ పశ్చిమాసియాలో పరిస్థితి గురించి సమితి కార్యదర్శి వాల్డీమ్ వివేచన సమర్పించిన తర్వాత తీర్మానంపై ఓటింగ్ జరిగింది.

సిరియా, ఇజ్రాయెల్ సరిహద్దులో సమితి సైనిక పరిశీలక బృందం గడువును మరి ఆరు నెలలు పొడిగించాలని డాక్టర్ వాల్డీమ్ సిఫారసు చేశారు.

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికి తర్పులలో పురోగతి లేని ఎత్తులో అక్కడ ఉద్రిక్తత పెరగగలదని, పోరాటం ప్రజ్వరిల్లే ప్రమాదం పుండగలదని ఆయన అన్నారు.

"ఓటింగు జరిగిన తర్వాత సిరియా ప్రతినిధి హెచ్‌పాడికెలానియా మాట్లాడుతూ ఆ ప్రాంతంలో సుస్థిర శాంతి నెలకొల్పాలన్న లక్ష్యంతోనే ఈ తీర్మానాన్ని తమ ప్రభుత్వం అమోదించిందని వివరించారు.

ఇజ్రాయెల్ ప్రతినిధి యూసఫ్ టకోవా మాట్లాడుతూ సమితి సేనల గడువు పొడిగించడం మంచి పరిణామమని అన్నారు.

సోవియెట్ ప్రతినిధి ఆంటోనోవ్ మాట్లాడుతూ 1967 లో ఆక్రమించిన భూభాగాల నుంచి ఇజ్రాయెల్ పూర్తిగా వైదొలగడం, పాలస్తీనా ప్రజల న్యాయమైన హక్కులను గుర్తించడం పశ్చిమాసియాలో సుస్థిర శాంతికి మార్గమని అన్నారు.

సునీల్ గవాస్కర్ రెండవ టెస్టుకు ఇండియా కెప్టెన్‌గా నియామకం

జైపూర్, నవంబరు 30—బెంగుళూరులో జరిగిన మొదటి క్రికెట్ టెస్టులో వేలిఎముక తొలగిన ఇండియా జట్టు కెప్టెన్ శ్రీ మన్సూర్ అలీఖాన్ పటౌడీ ఇంకా కోలుకోనందున డిసెంబర్ 11 నుంచి న్యూఢిల్లీలో జెట్టు ఇండియలో జరిగే రెండవ టెస్టులో ఇండియా జట్టుకు సునీల్ గవాస్కర్ నాయకత్వం వహిస్తారు.

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి ఈ విషయాన్ని నేటి సాయంత్రం ప్రకటించారు. ఢిల్లీ టెస్టుకు గవాస్కర్‌ను కెప్టెన్‌గా నియమించాలన్న నిర్ణయం ఏకగ్రీవంగా జరిగింది.

కనీసపు వేతనం 314 రూపాయలు

పే కమిషనరుకు రాష్ట్ర ఎన్.జి.ఓ. ల సంఘం విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబర్ 30— అఖిల భారత 15 వ కార్మిక సదస్సు నిర్ణయించిన సూత్రాలప్రకారం 1972 ధరల స్థాయి ఆధారంగా కనీస వేతనం 314 రూపాయలుగా నిర్ణయించవలసిందిగా, వేతన వ్యవస్థ అసంతృప్తిగా వుండడం తత్ఫలమని ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.ఓ.ల సంఘం పే కమిషన్ కమిషనర్ శ్రీ ఆర్. ప్రసాద్‌కు స్పష్టం చేసింది.

సంఘం తరఫున శ్రీ బి. రామకృష్ణారావు, శ్రీ యు. పి. ఎస్. శాస్త్రి, శ్రీ వి.ఎస్. రాజగోపాల్ 22, 23 తేదీలలో కమిషనరుతో చర్చించారు.

వేతనాలను పునర్వ్యవస్థీకరించే సమయంలో గతనర్హీసుకు వెయిటేజ్ యివ్వడం అత్యవసరమని కమిషనర్‌కు వారు సూచించారు. వెయిటేజీగా కనుపుతత్వం పిలిచిన అనంతరం జీతంలో ఐదు శాతం (కనీసం 15 రూపాయలు గరిష్ట స్థాయి 50 రూపాయలకు లోబడి) వుండాలని సంఘం కమిషనర్‌కు విజ్ఞప్తి చేసింది.

సచివాలయం, సచివాలయేతర శాఖలలో ఎల్. డి. సి.లు, టైపిస్టులు, యు. డి. సి.లు, జూనియర్ అసిస్టెంటుల వేతన స్కేళ్ళలో వ్యత్యాసాలను తొలగించాలని వారు గట్టిగా కోరారు.

భారత జలాంతర్గామి విభాగం బలం పెరుగుదల: విశాఖలో వైస్ అడ్మిరల్ కులకర్ణి వెలడి

విశాఖపట్నం, నవంబర్ 30— 1971 యుద్ధానంతరం భారత నౌకాదళానికి చెందిన జలాంతర్గాముల విభాగం బలం పెరిగింది. జలాంతర్గాముల సంఖ్య కూడా రెట్టింపు అయ్యిందని తూర్పు మండలం నౌకాదళాధికారి వైస్ అడ్మిరల్ యు. ఎస్. కులకర్ణి నేడిక్కడ తెలియజేశారు.

నౌకా దినోత్సవం సందర్భంగా ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ, ప్రస్తుతం ఇక్కడ నిర్మాణంలోవున్న నౌకా దళానికి చెందిన డ్రైడాక్ 1976 మొదటి నాలుగు నెలలలో పూర్తికాగలదని తెలిపారు.

భారత నౌకా దళంకోసం మాజ్‌గాంవ్‌లో నిర్మించిన ఏలగిరి, హిమగిరినౌకలతోపాటు మరి నాలుగు యుద్ధ నౌకలు కూడా నిర్మాణంలో వున్నట్టు, ఇతర రకాల నౌకల నిర్మాణంకూడా సాగుతున్నట్టు శ్రీ కులకర్ణి వెల్లడించారు.

మరమ్మతుల కేంద్రం, నిర్వహణ తదితర సౌకర్యాలు అమర్చడం పూర్తయిన పిదప, విశాఖ నౌకానిర్మాణ కేంద్రం దేశంలోకలా పెద్ద కేంద్రం కాగలదని ఆయన అన్నారు.

ఒరిస్సాలోని చిలక పదమ్పువద్ద కాలుష్య శిక్షణా శిబిరం వచ్చేనెలలో ప్రారంభం కాగలదని. దీని తొలిదశకు మూడుకోట్ల రూపాయలు ఖర్చుకాగలదని ఆయన చెప్పారు.

భారత నౌకాదళంలో అధికారులు, నావికులకు నిర్దేశించిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు.

ఖమ్మం అడవులలో ఉగ్రవాది నాయకుని భార్య మృతి

పోలీసులతో సంఘర్షణలో

హైదరాబాద్, నవంబర్ 30— ఖమ్మం జిల్లాలోని అటవీ ప్రాంతంలో నిన్న ఉగ్రవాదులకు, పోలీసు దళానికి మధ్య జరిగిన సంఘర్షణలో బుల్లెట్ గాయాలు తగిలి ఉగ్రవాదుల నాయకుడు కొండన్న భార్య శ్రీమతి పద్మక్క మరణించినట్టు నేడిక్కడి విడుదలైన ఒక అధికార ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

పోలీసులు ఆ ప్రాంతంలో గాలింపు జరుపుతుండగా ఉగ్రవాదులు కాల్పులు ప్రారంభించారు. పోలీసులు ఎదురు కాల్పులు జరపగా శ్రీమతి పద్మక్కకు బుల్లెట్ గాయాలు తగిలి అక్కడికక్కడే మరణించింది మిగిలిన ఉగ్రవాదులు ఆమె భౌతికదేహాన్ని అక్కడే వదిలిపెట్టి అడవిలోకి పారిపోయారని ఆ ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

వచ్చే విద్యాసంవత్సరంనుంచి ఉస్మానియా మెట్రిక్ రద్దు

యూనివర్శిటీ సిండికేట్ తీర్మానం

హైదరాబాద్, నవంబర్ 30— మెట్రిక్యులేషన్ పరీక్షల నిర్వహణ వ్యయభారం పెరిగిపోతున్నందువల్ల వచ్చే విద్యాసంవత్సరం నుంచి మెట్రిక్ పరీక్షను రద్దుచేయవలసిన ఉస్మానియా యూనివర్శిటీ సెనెట్ నేడు నిశ్చయించింది.

సెనెట్ సమావేశానికి వైస్ ఛాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు.

కాగితం ధర పెరిగిపోతున్నందువల్ల యూనివర్శిటీకి మెట్రిక్యులేషన్ పరీక్ష నిర్వహించడం దుస్తరమైందని అన్నారు.

ప్రతి సంవత్సరం అభ్యర్థుల సంఖ్య పెరిగిపోతున్నదని, కాలేజీలు సహకరించకపోవడం కూడా కారణమని ఆయన వివరించారు.

ఈ పరిస్థితికి తగినట్టు ప్రభుత్వం తీసికొని రాదలచిన సమగ్ర విద్యా బిల్లు బోర్డుమనలకొల్పడానికి అవకాశం కల్పిస్తుందని, ఆ బోర్డుకు మాత్రమే పరీక్ష నిర్వహించే అధికారం వున్నదని శ్రీ నరోత్తమరెడ్డి అన్నారు.

పరీక్షకు ప్రయివేట్ అభ్యర్థులు హాజరు కావడానికి వీలుగా ప్రభుత్వం నిబంధనలు సడలించగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ప్రస్తుత వ్యవస్థలో పూర్తి మార్పులు: శ్రీ జె.పి. ఉద్యమలక్ష్యంపై శ్రీ ఎన్. జి. గోరే వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 30— ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు బీహార్ తరహా ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌గారు, బీహార్ ఉద్యమంతో సంబంధాలున్న ఇతర నాయకులుగాని ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించగలరని సోషలిస్టుపార్టీ నాయకుడు, పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎన్. జి. గోరే నేడిక్కడ తమ పార్టీ కార్యకర్తలతో సమావేశమై ప్రసంగిస్తూ అన్నారు.

అవినీతి, ఇతర దురాచారాలపై ఉద్యమం ప్రారంభించవలసి దిగా ఇక్కడి ప్రజల పక్షమవచ్చి కోరడం వారుకలకు సాధ్యం కాదని ఆయన స్పష్టం చేసినట్టు తెలుస్తున్నది.

నేటి సాయంత్రం కాకినాడలో శ్రీ గోరే ఆంధ్ర సోషలిస్టు పార్టీ సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తారు.

కార్యకర్తలతో సమావేశానంతరం శ్రీ గోరే పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, 1967-68లో ఎర్రకోట "గ్రాండ్ అలయన్స్"కు, బీహార్‌లో ప్రస్తుతం కమ్యూనిస్టేతర పక్షాల మధ్య ఒప్పందమే తేడావుందని పేర్కొన్నారు.

ఈ సారి నాయకులు కలిసి ఎన్నికలు జరిపే విధంగా ప్రజలే పత్తిడి చేశారని, అంతకు ముందు నాయకులే పొత్తు తాత్కాలిక సర్దుబాట్లు చేసుకున్నారని, శ్రీ గోరే ఉద్ఘాటించారు.

బీహార్ ఉద్యమం విజయవంతం కాగలదని, సూతనశకం ప్రారంభం కాగలదన్న అభిప్రాయాన్ని శ్రీ గోరే వ్యక్తం చేశారు.

ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థ, న్యాయస్థానాల పనితీరు, ప్రజాశాంతి విధానం, ప్రతిదీ కొత్త సమస్యల పత్తిడితో సతమతమవుతున్నాయని. ప్రజలలో అసంతృప్తి పెరిగిపోతున్నదని ఆయన అన్నారు.

కొద్ది మార్పులలో ప్రస్తుత పరిస్థితిని అధిగమించవచ్చని దేశంలో ఒక వర్గం వారు అనుకుంటున్నారని. అయితే మొత్తం వ్యవస్థనే మారాలని మరొకవర్గం కోరుతున్నదని శ్రీ గోరే అన్నారు. జయప్రకాశ్ ఉద్యమం రెండవ వర్గానికి చెందినదన్నారు.

ప్రజా ప్రతినిధులను వెనుకకు రప్పించే హక్కు ప్రజలకు వుండాలని, రాజ్యాంగంలోను, ప్రజా ప్రతినిధుల చట్టంలోను మెక్కు మార్పులు తీసుకురావాలని పుందని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ జయప్రకాశ్‌కు రాజకీయ ద్వేషం వుందని ఎవరూ ఆరోపించకూడదని ఆయన అన్నారు.

ప్రజలలో అసంతృప్తి సృష్టించి, విదేశీ శక్తులకు సాయపడేందుకు శ్రీ జయప్రకాశ్ ఉద్యమం రూపొందించారని శ్రీమతి గాంధి చేసిన వ్యాఖ్యలు శోచనీయమని ఆయన అన్నారు.

జయప్రకాశ్ ఉద్యమంతో ఎలుపుకు కాంగ్రెసు వాదులు ఏకీభవిస్తున్నప్పటికీ, బహిరంగంగా వ్యక్తం చేయలేకపోతున్నారని శ్రీ గోరే అన్నారు.

డాక్టర్ల రిక్రూట్‌మెంట్‌కు ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 30—రాష్ట్రంలో ఖాళీగావున్న పదవులకు డాక్టర్లను రిక్రూట్ మెంట్ చేసుకొనాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

డాక్టర్ల పోస్టులు తమ పరిధిలో వి కాబట్టి డాక్టర్లను రిక్రూట్ చేసుకొనే హక్కు ప్రభుత్వానికి లేదని ప్రభుత్వం అభ్యంతరం చెప్పినందుకే ఇది వివాదాస్పదంగా తయారైనది.

రాష్ట్ర ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, రోగుల ఇబ్బందుల దృష్ట్యా తాత్కాలికంగా ప్రాతిపదికపై డాక్టర్లను రిక్రూట్ చేసుకొనగలమని చెప్పారు

ఈ రిక్రూట్‌మెంట్ విషయంలో మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ ఎస్. ఆర్. విశ్వామిత్రకి ప్రభుత్వం గైడ్‌లైన్స్" ఇచ్చినట్టు తెలుస్తున్నది.

డాక్టర్లను రిక్రూట్ చేసుకొనడంలో అభ్యర్థి పనిచేస్తున్న ప్రాంతం, అయన తన పేరు నమోదుచేసుకున్న ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి ఆఫీసు, ఎం. బి. బి. ఎస్ పూర్తి చేసిన సంవత్సరం వరిగిన లోకి రీసుకొనవలసిందిగా ఆయన సమ ప్రభుత్వం సూచించినట్టు తెలుస్తున్నది.

అభివృద్ధికి-అధిక లాభాలకు
నక్షత్రం మార్కు
పశుపోషక ఆహారం



★ అధిక పాల ఉత్పత్తికి
★ ఆరోగ్య పరిరక్షణకు
★ ఖనిజములు, విటమినులుకలిగిన పరిపూర్ణ ఆహారం

SHAW WALLACE

ఇండియాకుమూడులక్షల టన్నుల గోధుమ సరఫరా

—అమెరికా వ్యవసాయశాఖ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 30— ఇండియాకు అమెరికా మూడు లక్షల టన్నుల గోధుమలను సరఫరా చేస్తుంది. 1971 లో ఇండో-పాకిస్తాన్ యుద్ధం సందర్భంలో శాంతికోసం ఆహార కార్యక్రమాన్ని పద్దతిన తర్వాత ఇండియాకు అమెరికా గోధుమ సరఫరాను పునరుద్ధరించడం ఇదే ప్రథమం.

ఈ గోధుమ విలువ 40 కోట్ల రూపాయలని, దీర్ఘకాలిక-ఋణ ప్రాతిపదికపై సరఫరా చేస్తున్నారని, దీనిపై వడ్డీబాధ స్వల్పంగా వుండగలదని అమెరికా వ్యవసాయశాఖ ప్రతినిధి చెప్పారు.

ఈ ప్రకటన చేసిన అమెరికన్ అధికారి ఈ ఒప్పందానికి సంబంధించిన ఇతర వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు.

1971 ఇండో — పాకిస్తాన్ యుద్ధ కాలంలో అమెరికా పాకిస్తాన్‌పైపు మొగ్గు చూపి ఇండియాకు ఆహార సహాయ కార్యక్రమాన్ని రద్దుచేసింది.

గత అక్టోబరులో డాక్టర్ కిసింజర్ ఇండియా వచ్చినప్పుడు ఇండియాకు అయిదు లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఇవ్వడం జరుగుతుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వాగ్దానం చేశారు.

"లక్ష్యపు అర్థం పరమార్థం ఏమిటో తెలుసుకోవాలి తగిలేయ్యాలోనని చదివే విన్నావా? లేకపోతే ఇవాళ క్రికెట్‌లో ఓ పూట పూలేసి వాడిపోగదా!"

1974 డిసెంబర్ 1 ఆదివారం	1974 డిసెంబర్ 2 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక బ॥ ఏకాదశి: సా॥ 6-12 మృగశిర: మ॥ 2-03 వర్జ్యం: రా॥ 10-08 నుంచి 11-40 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర కార్తీక బ॥ తదియ: సా॥ 4-16 ఆరుద్ర: మ॥ 1-03 వర్జ్యం: రా॥ 12-23 నుంచి 1-54 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

నదీజలాలు

సదేశం ఒకటి, మనజాతి ఒకటి. రాష్ట్రాల వ్యవస్థీకరణ కేవలం పరిపాలనా సౌలభ్యం కోసం జరిగింది. అయినా, తన స్వప్రయోజనాల వద్దకు వచ్చేసరికి ప్రతి రాష్ట్రం ప్రత్యేక దేశంవలె వ్యవహరిస్తున్నది.

రాష్ట్రాల మధ్య నదీజలాల విషయమై వివాదాలవల్ల—ఒకటికాదు, రెండుకాదు—నూరు ఇరిగేషన్ ప్రాజెక్టులు నిలిచిపోయి వున్నవట. ఇంతకంటె శోచనీయస్థితి మరొకటి లేదు.

ఈ సంఖ్యనుబట్టి దేశంలో ఏటో ఒక నదీజలాల విషయమై పేచీలోకి దిగని రాష్ట్రం అంటూ లేదని అనిపిస్తుంది. కృష్ణానది గురించి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రల మధ్య వివాదాలున్నాయి. గోదావరి గురించి తిరిగి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల మధ్య వివాదాలున్నాయి. కావేరీ నది గురించి తమిళనాడు, కర్నాటక, కేరళ మధ్య, నర్మదానది గురించి మధ్యప్రదేశ్, గుజరాత్ మధ్య వివాదాలున్నాయి. ఇంకా ఎట్టివే ఎన్నో!

వీటివల్ల మొత్తం దేశమే నష్టపడుతున్నది. ఒక్కొక్కసారి ఈ వివాదాలవల్ల నిర్మించవలసిన, నిర్మాణంలోవున్న ప్రాజెక్టులు ఆగిపోవడమే కాదు, పొలాలలో సిద్ధంగావున్న పంటకు నష్టంకలిగే ప్రమాదం కూడా ఏర్పడుతున్నది. ఉదాహరణకు ఇటీవల కర్నాటకలో కాబినీడామ్‌వద్ద నీటిని కట్టివేయడంవల్ల తమిళనాడులో పన్నెండున్నర లక్షల ఎకరాలలో పంట నాశనమైపోయే ప్రమాదం వాటిల్లింది. తీవ్ర వాటోపవాదాల తర్వాతగాని నీటిని వదలడానికి కర్నాటక అంగీకరించలేదు.

రాష్ట్రాల మధ్య సరిహద్దులను మనం ఏర్పరచుకున్నాముగాని, వాటిని నదులు గుర్తించవు వాటి మానాన అవి ఎక్కడోపుట్టి ఎక్కడో సముద్రంలో కలుస్తాయి. మార్గమధ్యంలో ఎన్నో రాష్ట్రాలను అధిగమిస్తాయి. నోరెండిన నేలను జలసేచనంతో సస్యశ్యామలం చేస్తాయి సంకుచిత మనస్కులైన మానవులకే "ఇది నా రాష్ట్రం, ఇది నీ రాష్ట్రం, ఇది నా నది, ఇది నీ నది" అన్న తగవులు.

కాని, ఏ రాష్ట్రంలో పొలాలు ఫలించినా మొత్తం దేశానికే ఆకలి తీరుతుంది. మనకు ప్రకృతి ప్రసాదించిన నదులను ఈ దృష్టితో చూడడం అలవరచుకోవాలి.

చంద్ర గ్రహణం

శుక్రవారం రాత్రి జరిగిన సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని పలువురు తిలకించి వుంటారు. ఏ పేటా చూస్తున్నవే అయినా, గ్రహణాలు ఎప్పటికప్పుడు వినూతనంగా కనిపిస్తాయి.

అప్పటివరకు నింగున, ధవళ కాంతులు విరజిమ్ముతున్న చంద్రబింబం భూమి ఛాయలోకి ప్రవేశిస్తున్నకొద్దీ తరిగిపోయింది. గుండ్రంగా వంపుతిరిగిన భూమినీడ పడి చంద్రబింబం ఒక దశలో పెద్ద జీడిపప్పును పోలి కనిపించింది. ఈ నీడవంపునుబట్టే గ్రీకు తాత్త్వికుడు అరిస్టాటిల్ భూమి గోళాకారాన్ని ఊహించాడు.

గ్రహణం సంపూర్ణమైన తర్వాత కూడా చంద్రుడు పూర్తిగా అంతర్ధానం కాలేదు. గాలిలో నిరాధారంగా తేలిపోతున్న రాగిరంగు బంతివలె కనబడ్డాడు. మన పురాణ కథలోవలె రాహువు మ్రింగడమే నిజమైతే, చంద్రుడు పూర్తిగా తిరోహితుడు కావాలిగదా? నిజానికి సూర్యకిరణాలు వాతావరణంవల్ల వక్రీభవనం చెంది భూమినీడలోనికి చొరబడినందువల్లనే చంద్రుడు రాగి రంగులో ప్రకాశించాడు.

సూర్య, చంద్ర గ్రహణాలు ఎందుకు వస్తాయో, ఎప్పుడు వస్తాయో కొన్నివేల యేళ్ళనాడే మన జ్యోతిశ్శాస్త్రజ్ఞులకు తెలుసు. అయినా, శాస్త్రుందారి శాస్త్రానిది, విశ్వాసందారి విశ్వాసానిది అయింది. చివరికి విశ్వాసం శాస్త్రాన్ని జయించింది. అందువల్లనే మానవులు చంద్రమండలంలో దిగి తిరిగివచ్చడం జరిగిన ఈ రోజులలో కూడా ప్రతి గ్రహణం తర్వాత మన దేశంలో యథావిధిగా జపతపాలు, స్నానాలు తప్పడం లేదు.

నిజామాబాద్ చెక్కుఫోర్జరీ కేసులో ప్రధాన ముద్దాయి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, నవంబరు 29 — చెక్కు ఫోర్జరీ కేసులో ప్రధాన ముద్దాయి దయానంద్‌ను అరెస్టుచేశారు. కడెంసాగర్ ప్రాజెక్టు రి-మోడలింగ్ విభాగంలో పని చేస్తున్న దయానంద్ ఫోర్జరీ చెక్కుద్వారా పదివేల రూపాయలు డ్రా చేయగా పోలీసులు అతనిని అరెస్టు చేశారు.

అతనిపై ఫోర్జరీ దొంగతనం, మోసం నేరాలను ఆరోపించి, మున్సిఫ్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచారు. మేజిస్ట్రేట్ అతనిని జైలులో రిమాండుకు పంపారు.

దయానంద్ ఇచ్చిన సహకారాన్ని పురస్కరించుకొని అతని స్నేహితునివద్ద పోలీసులు 9200 రూపాయలు స్వాధీనపరచుకున్నారు.

విశాఖపట్నం టౌన్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. బాబయ్య ఈ కేసును విశాఖపట్నం అడిషనల్ సూపరింటెండెంట్ శ్రీ మురళీధర్ పర్యవేక్షణ క్రింద దర్యాప్తు చేస్తున్నారు.

"విశాఖ ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై ఆందోళన చెందనవసరం లేదు"

ప్రభుత్వం శ్రద్ధతో లక్ష్యసాధనకై కృషి చేస్తున్నదని చల్లపల్లిసభలో ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 29— విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఆందోళన పడనక్కరలేదని, రాష్ట్ర ప్రభుత్వం దాని కొరకై తీవ్రమైన కృషి చేస్తున్నట్టు నేటి రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హామీయిచ్చారు.

నేటి ఉదయం విజయవాడలోని విద్యార్థులు ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో తమను కలిశారని, రాష్ట్ర ప్రభుత్వం సాధించలేనప్పుడు కదా, విద్యార్థులు ఆందోళన చెందాలి, కాని ఇప్పుడు అవసరంలేదని తాము చెప్పామని అన్నారు.

ఇంతవరకు విద్యార్థులు రెండు ఉద్యమాలలో పాల్గొని చదువులు పాడుచేసుకున్నారని, అందుకొరకు మరల ఉద్యమం తెలపవద్దని అన్నారు.

విద్యార్థులను రెచ్చగొట్టడం మంచిది కాదని, అలువంటి సలహాలను విద్యార్థులు వినరాదని, చదువులపై తమ దృష్టిని కేంద్రీకరించాలని ఆయన హితవుచెప్పారు.

ఇటీవల విశాఖ ఉక్కుఫ్యాక్టరీ విషయంలో శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రధానమంత్రిని కలిశారని, ఆమె వారికి ఆ విషయంలో ఎట్టి అపోహలకు తావులేదని తమ స్పష్టం చేసినారని ముఖ్యమంత్రి అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అక్షర వరుసలో మొదటి స్థానంలో వున్న అభివృద్ధిలో మాత్రం చివర స్థానాన్ని ఆక్రమించిందని అన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో పురోగమిస్తున్నదని అన్నారు. ప్రతి జిల్లాలో భారీ పరిశ్రమలు లేదు పరిశ్రమలుపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధివరకడానికి కృషి చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

బహిరంగసభకు మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఆర్. వై. అంకినీడు ప్రసాద్ అధ్యక్షతవహిస్తూ ముఖ్యమంత్రి కార్యదక్షతకలవారని అన్నారు. దివి తాలూకా వెనుకబడిన ప్రాంతంగా పరిగణించి రోడ్లను మెరుగుపరచాలని, చల్లపల్లికి రక్షిత నీటి పథకాన్ని మంజూరు చేయాలి, పాలశీతల కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పాలని విజ్ఞప్తిచేశారు.

రైల్వే సిబ్బంది ప్రతినిధి వర్గాలకు ముఖ్యమంత్రి హామీ

విజయవాడ, నవంబరు 29— వివిధ రైల్వే పథకాలకు కేటాయించిన నిధులలో తీవ్రంగా కోత విధించిన ఫలితంగా అయిదు వేలమంది ఉద్యోగులను ఇరిలీవ్, రిట్రెంచ్‌మెంట్, రిటర్నన్ ప్రమాదంఏర్పడిందనిరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం, ఇంజనీరింగ్ సిబ్బంది సంఘం ప్రతినిధులు నేడు తెలియజేశారు.

విజయవాడలో వ్యాగన్ వర్క్‌షాపు, నడికుడి — వీరినగర్ రైల్వే లైన్స్, గుంటూరు-మాచెర్ల లైన్‌ను బ్రాడ్‌గేజ్‌గా మార్చడం, విజయవాడ-మద్రాసు విద్యుదీకరణ మున్నగు పథకాలకు నిధులను తీవ్రంగా తగ్గించినట్టుకూడా ముఖ్యమంత్రికి వారు తెలియజేశారు.

దక్షిణ మధ్య రైల్వే అవతరించినప్పటి నుంచి చాలా లాభదాయకంగా వున్నదని, మే నెలలో జరిగిన సమ్మెలో చాలా మంది పాల్గొననందువల్ల నష్టంకూడా చాలా స్వల్పమైనదేనని వారు ముఖ్యమంత్రికి స్పష్టం చేశారు.

ఈ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొని పోగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

గోదావరిపై రైలు రోడ్డు వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా రైల్వే మంత్రి ఆంధ్రలో కొత్త రైల్వే పథకాలు ప్రారంభించడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చడంపట్ల ఆసక్తి కనబరచారని కూడా అన్నారు.

రాబీకాలంలో రైతులకు 40కోట్లమేరకు ఋణాలు

సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన వెలడి

కర్నూలు, నవంబర్ 29— రాబీపంట కాలంలో రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాలను 40 కోట్ల రూపాయల మేరకు భూమి తనఖా బ్యాంకుల ద్వారా ప్రభుత్వం అందచేయగలదని సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు పేర్కొన్నారు.

ఇక్కడికి సమీపంలోని పత్తికొండలో భూమితనఖాబ్యాంకు నవనాతికి విన్న ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ సుబ్బారావు, భూమి తనఖా బ్యాంకులు రైతులకు 25 కోట్లుస్వల్పకాలిక ఋణాలు, 25 కోట్లు దీర్ఘకాలిక ఋణాలు అందచేశాయని పేర్కొన్నారు.

భూమి తదుపరి చేయడానికి, ఇతర వ్యవసాయ పనులకు మరో పది కోట్ల ఋణం అందచేయడం జరిగిందని ఆయన చెప్పారు.

రిక్షా డ్రైవర్లు లాగుడుబండ్ల కార్మికులువంటి బలహీనవర్గాలకు భూమి తనఖా బ్యాంకులు సాయపడలేకపోవడం ఎట్లా అయిన విచారం వెలిబుచ్చారు.

రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి ఒక 'మాస్టర్ ప్లాను' రూపొందించడం జరుగుతున్నదని రాయలసీమ ప్లానింగ్ బోర్డు ఛైర్మన్ శ్రీ కె. వి. నరసప్ప పేర్కొన్నారు

ఈ ప్రాంతంలోని పారిశ్రామిక వనరుల సంపదను కనుగొనేందుకు ఏరియల్ మాగ్నెటిక్ సర్వే జరుగగలదని ఆయన చెప్పారు. కరవు నివారణ కార్యక్రమాలకు ప్రపంచ బ్యాంకునుంచి అరు కోట్ల రూపాయల సహాయం కోరడం జరుగుతుందని శ్రీ నరసప్ప పేర్కొన్నారు.

రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు నూరు కోట్ల రూపాయలతో ఒక పథకం రూపొందించడంజరిగిందని ఆయన చెప్పారు. ఇందులో 40 కోట్లు కర్నూలు జిల్లాకు కేటాయించడం జరిగిందని ఆయన చెప్పారు.

జిల్లాలో 40 కోట్లతో ఏర్పాటుచేసే ప్లాంటుకు ముఖ్యమంత్రి వచ్చేనెలలో శంకుస్థాపనచేసే అవకాశాలు వున్నాయని ఆయన అన్నారు.

రాజమండ్రిలో 75 వేలమందికి పైగా గోదావరి స్నానాలు

కార్తీక పౌర్ణమి సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి నవంబరు 30— కార్తీక పౌర్ణమి, చంద్రగ్రహణం సందర్భంగా పవిత్ర గోదావరి నదీ జలాలలో 75 వేల మందికి పైగా ప్రజలు స్నానాలు చేశారు. తరువాత వారు ఇక్కడి ఉమా మార్కండేయ ఆలయాన్ని, విశ్వనాథుని ఆలయాన్ని, కోటి లింగేశ్వరాలయాన్ని సందర్శించి అర్చనలు జరిపారు.

డిశంబరు 16 నుంచి దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సమ్మె

విశాఖపట్నం, నవంబరు 30— దేశవ్యాప్తంగా బొగ్గు కార్మికులు డిసెంబరు 16 నుంచి సమ్మె చేయనున్నారు. కలకత్తాలో ఇటీవల జరిగిన వైస్రాయికిక సమావేశం విఫలమైనందున ఈ నిర్ణయం గైకొన్నట్టు సింగరేణి గని కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కొమరయ్య చెప్పారు.

కార్మికుల కోర్కెలపట్ల యాజమాన్యం హేతు విరుద్ధమైన వైఖరి గైకొన్నందున సమావేశం విఫలమైనట్టు శ్రీ కొమరయ్య విలేకరులకు చెప్పారు.

అండర్‌గ్రౌండ్ అలవెన్స్ ఇంటి అద్దె, వేతన స్కేళ్ళపై ఇంతకుముందు ఇచ్చిన హామీలను యాజమాన్యం నిలుపుకోలేదని ఆయన అరోపించారు.

నేడే హైదరాబాద్‌లో యుగోస్లావియా బృందం నృత్య ప్రదర్శనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 30— యుగోస్లావియా నుంచి వచ్చిన 45 మంది ప్రతినిధులలో కూడిన జానపద నృత్య కళాకారుల బృందం రేపు, ఎల్లుండి రవీంద్ర భారతిలో ప్రదర్శనలు ఇస్తుంది ఈ బృందంలో 18 మంది మహిళలు వున్నారు.

భారత-యుగోస్లావియా సాంస్కృతిక మార్పిడి పథకం కింద ఆ దేశం నుంచి వచ్చిన ఈ బృందం ఢిల్లీలో ప్రదర్శనలు ఇచ్చి నేడు హైదరాబాద్‌కు వచ్చింది. తదుపరి బొంబాయిలో ప్రదర్శనలు ఇస్తుంది.

బృందం నాయకుడు పీటో వార్డిమీర్ ఈ సాయంత్రం పత్రికలవారితో మాట్లాడుతూ, తమ బృందం పర్యటనవల్ల రెండు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు దృఢతరమౌతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ నృత్యాలు— అనాదిగా వస్తున్న జానపద నృత్యరీతుల ప్రాతిపదికగా, సామాజిక జీవిత విధానాన్ని ప్రతిబింబించే విధంగా వుంటాయని ఆయన అన్నారు.

రెండు రోజులపాటు జరిగే ఈ ప్రదర్శనలో 13 నృత్యాలను ప్రదర్శిస్తారు.

దాదాపు 500 మంది కాలేజి విద్యార్థులు నవంబరు 27వ తేదీన అధిక ధరలవల్ల నిరసనగా తమ తరగతులను బహిష్కరించి, ప్రదర్శన జరిపిన సందర్భంలో రెండుబోట్లు రాళ్ళు రువ్విన సంఘటనలు జరిగినట్టు బెంగుళూరు వార్త.

ఢిల్లీ, ప్రాగ్‌ల మధ్య సాలుసరి వాణిజ్యం రెట్టింపు: ఉభయ దేశాల సంకల్పం

న్యూఢిల్లీ, నవంబరు 30— ప్రస్తుతం సాలుసరి జరుగుతున్న 100 కోట్ల వాణిజ్యాన్ని అయిదవ ప్రణాళికాంతానికి రెట్టింపు చేయగలమని ఇండియా, చెకోస్లావాకియాలు కొత్త నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలు రూపొందిస్తున్నాయి.

ఈ లక్ష్యానికి అనుగుణంగా, చెకోస్లావాకియా ప్రధాన మంత్రి డాక్టర్ లుబోమిర్ స్ట్రౌగాల్ డిసెంబరు రెండు నుంచి వారం రోజులపాటు జరిగే పర్యటన సందర్భంగా ఒక సంయుక్త ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సహకార సంఘం నిర్మాణంగాను ఒక ఒప్పందంమీద సంతకాలు చేయడం చొప్పుకోగల చర్య కాగలదు.

చెకోస్లోవాక్ రాయబారి డెనెక్ట్రిలిక్ నేడు ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ, ఇండియానుంచి సాంప్రదాయేతర సామగ్రి దిగుమతి చేసుకోవడానికి, అలు రంగంలో కూడా సహకరించుకోవడానికి తమ పక్షం సిద్ధంగా వున్నదని చెప్పారు. ఇండియాకు అవసరమైన పరికరాలను ముఖ్యంగా కర్మాగారాలకు అవసరమైన యంత్రాలను తమ దేశం ప్రదర్శించగలదని ఆయన చెప్పారు. చెకోస్లోవాక్ ప్రధాన మంత్రి తమ పర్యటన సందర్భంలో చర్చలకు అనువయిన వేదికగా సంసిద్ధమౌతారు.

ఇండియా, హంగ్రీ, పోలండ్, రుమేనియా, ఇంకా కొన్ని పశ్చిమ ఐరోపా దేశాలతో చెకోస్లోవాకియా ఇప్పటికే ఆర్థిక సహకార ఒప్పందాలు కుదుర్చుకున్నదని ఆయన అన్నారు.

ముసినిసిపల్ హైస్కూళ్ళకు పూర్తి గ్రాంట్లు

త్వరలో నిర్ణయిస్తామని శ్రీ సుబ్బారాయుడు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, నవంబర్ 29— మునిసిపాలిటీలకు విద్యాసంస్థల నిర్వహణకుగాను ప్రభుత్వం పూర్తి గ్రాంట్లు ఇచ్చేవిషయమై తగు నిర్ణయం డిసెంబర్‌లో జరిగే మంత్రివర్గ సమావేశంలో గైకొనడం జరుగగలదని మున్సిపల్ ఆఫీసు ఆవరణలో జరిగిన పౌర సన్మానసభలో మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ తల్లా సుబ్బారాయుడు పేర్కొన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన పక్షంలో మునిసిపాలిటీల విద్యాసంస్థలను ప్రభుత్వం చేపట్టడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్టు శాసనసభలో విద్యామంత్రి ప్రకటించివున్నారని, అయినప్పటికీ విద్యాసంస్థలను ప్రభుత్వం నిర్వహించుటలోవున్న ఇబ్బందుల దృష్ట్యా మునిసిపాలిటీల నిర్వహణలోనే వుంచి నూటికి నూరు పాళ్ళు గ్రాంట్లు ఇచ్చుటకు ప్రభుత్వం నిర్ణయించగలదన్న ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు.

కృష్ణాఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీ

హైదరాబాద్, నవంబర్ 29— ఇటీవలనే హైదరాబాద్—గుంటూరుల మధ్య దక్షిణ మధ్య రైల్వే ప్రారంభించిన కృష్ణా ఎక్స్‌ప్రెస్‌రైలు డిసెంబర్ ఒకటవ తేదీనుంచి అదనంగా మరొక రెండవ తరగతి బోగీని తగిలిస్తారు. ఈ రూటులో ప్రయాణాల రద్దీని తట్టుకొనడానికి వీలుగా ఏర్పాటు చేసినట్టు దక్షిణ మధ్యరైల్వే అధికారులు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఏడుగురు నక్సలైట్లకు జైలుశిక్షలు

సలగొండ అసిస్టెంట్ సెషన్స్‌జడ్జి తీర్పు

నల్లగొండ, నవంబరు 30— ఏడుగురు నక్సలైటు శ్రీయుతులు లింగం విజయకుమార్ కొండా నారాయణ, కొండా వెంకటయ్య, కె. సాంబశివరెడ్డి, వి. వీరయ్య, కె. పేరయ్య, వి. పెంటయ్యలకు నల్లగొండజిల్లా అసిస్టెంటు సెషన్స్‌జడ్జి శ్రీ వి. సుందర్‌లాల్ రెండు నుంచి పదేళ్ళ కఠిన జైలు శిక్ష విధిస్తూ ఇటీవల తీర్పు చెప్పారు.

నడిగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో పై నిందితులు దొంగతనానికి ప్రయత్నించగా, గ్రామస్థులు కొందరు వారిని తరిమి పట్టుకున్న విషయం పాఠకులకు విదితమే.

ఇండియా-తూర్పు జర్మనీ సంయుక్త సంఘం

ఉభయదేశాల ప్రధానుల సమ్మతి: పర్యటనకై జి.డి.ఆర్. ప్రధాని సిండర్మన్ ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, నవంబరు 29— ఇండియా, తూర్పుజర్మనీల దైవ్యపాక్షిక సంబంధాలకు నూతన రూపం కల్పించే సంకల్పంతో ఆర్థిక, పైజ్ఞానిక, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారానికి సంయుక్త సంఘం నెలకొల్పేందుకు భారత ప్రధాని శ్రీమతి ఇందిర, తూర్పుజర్మనీ ప్రధాని సిండర్‌మన్ నేడు సమ్మతించారు.

వివిధ అంశాలపై ఉభయ దేశాల ప్రధానులు సంప్రదింపులు ప్రారంభించారు.

తూర్పు జర్మని ప్రధాని సిండర్మన్ ఇండియాలో పర్యటన ముగించుకొని డిసెంబరు ఒకటవ తేదీన చెక్కోస్లోవేకియాకు వెళ్ళేలోగా సంయుక్త సంఘంఏర్పాటు ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి.

నేడు ఉభయ దేశాల ప్రధానుల మధ్య రెండు గంటలసేపు సంభాషణలు జరిగాయి.

అత్యంత స్నేహపూరితమైన వాతావరణంలో అత్యంత ప్రయోజనకరమైనరీతిలో సంభాషణలు జరిగినవని రెండు దేశాల ప్రధానమంత్రులు బయట వేచివున్న విలేకరులతో అన్నారు.

ఐదవ ప్రణాళికలో మలేరియా నిర్మూలన

గౌహతి, నవంబరు 29— దేశంలో మలేరియా చాలా ప్రబలంగా వుందని, ఈ వ్యాధిని నిర్మూలించడానికి అయిదవ ప్రణాళికలో 27 కోట్ల రూపాయలు కేటాయించినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడు తెలియజేశారు.

ఆయన ఒక రోజు పర్యటన నిమిత్తం ఇక్కడికు వచ్చారు.

విలేకరులతో మాట్లాడుతూ, వ్యాధిని అదుపుచేయడానికి క్రిమి సంహారక ఔషధాలు, వ్యాధి నిరోధక వర్తకాలు చాలా వ్యయభారంతో కూడినవని, ఇవి ప్రభుత్వం గైకొనే చర్యలకు ఇబ్బందిగా వున్నవని ఆయన వ్యాఖ్యానించారు

చిన్న రైతులకు పరపతి సౌకర్యాలు

కాకినాడలో శ్రీ అక్కిరాజు వాసుదేవరావు సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, నవంబరు 30— మొన్న సాయంత్రం ఇక్కడ జరిగిన కాకినాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సూపర్వైజర్ల సమావేశంలో రాష్ట్ర సహకార బ్యాంకు వర్కింగ్ ఇన్‌చార్జి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు మాట్లాడుతూ చిన్న రైతులకు కల్పిస్తున్న పరపతి సౌకర్యాలను ఇతోధికంగా పెంచవలసిన అవసరం వున్నదన్నారు. బలహీనవర్గాలకు చెందినవారు పాడిపశువులు కొనుక్కొనడానికి, తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి వీలుగా వారికి యిస్తున్న పరపతి ఋణాలను కూడా పెంచాలని ఆయన చెప్పారు.

రాబి పంటల కాలంలో రైతులకు ఋణాలు ఇవ్వడానికి 32 లక్షల రూపాయల మేరకు లక్ష్యాన్ని నిర్ణయించడం జరిగిందని శ్రీ వాసుదేవరావు పేర్కొన్నారు.

తొలుత కాకినాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్. హేమాద్రి అతిథులను స్వాగతం చెప్పారు.

సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. రంగాచారి కూడా హాజరుఅయినారు.

అంతకుముందు శ్రీ అక్కిరాజు వాసుదేవరావు, జిల్లా కలెక్టర్ శ్రీ సి.ఎస్. రంగాచారి రాష్ట్ర బ్యాంకు సహకార సంస్థను సందర్శించారు. ఈ సొసైటీ నష్టంకోసం కల్పిస్తున్న కొన్ని ఎదవలను కూడా వారు అనిపేచేశారు. తదుపరి కాకినాడ సమీప రేవును కూడా వెళ్ళారు.

శ్రీ వాసుదేవరావు మొన్న రాజమండ్రి, కాకినాడ కోఆపరేటివ్ బ్యాంకులను సందర్శించారు.

రాష్ట్రానికి కేటాయించిన ఎరువులు త్వరలో విడుదల

కేంద్ర నాయకులతో చర్చల అనంతరం ఢిల్లీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 29—పెద్దఎత్తున రాబీపంటను సంరక్షించడానికి రాష్ట్రంలో ప్రారంభించిన కృషికి తగినంతగా కేంద్రం సహాయం లభించగలదన్న ఆశాభావాన్ని ఇక్కడ మొదటి పర్యాయం తర్చలు ముగిసిన పిమ్మట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు వెల్లడించారు.

కృష్ణా, గోదావరి నదుల కాల్వలకింద ఎనిమిది లక్షల ఎకరాలేగాక, రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలలో రెండు లక్షల ఎకరాలలోను వరి సంరక్షించడానికి, గుంటూరు నల్గొండ జిల్లాలలో లక్షన్నర ఎకరాలలో పప్పుసెనగ పండించడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తున్నది.

రాబి పంట కాలానికి కేటాయించిన లక్ష 65 వేల టన్నుల నత్రజని ఎరువులు త్వరగా విడుదల కాగలన్న ఆశాభావంతో వున్నట్టు శ్రీ చొక్కారావు సి. టి. బి. వార్తా సంస్థకు తెలియజేశారు. ఇది కాకుండా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తోను, సహాయ మంత్రులు శ్రీయుతులు ఎ. సి. షిండే, షా నవాజ్ ఖాన్‌లతో తాను జరిపిన చర్చల ఫలితంగా ప్రత్యేకంగా కేటాయించిన 24 వేల టన్నుల ఎరువులు కూడా త్వరగా విడుదలకాగలవన్న ఆశాభావంతో శ్రీ చొక్కారావు వున్నాడు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుతోకలసి శ్రీ చొక్కారావు ఈ వారంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యాన్ని కలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రైతులకు స్వల్పకాలిక ఋణాలకింద 12 కోట్ల రూపాయలు విడుదలచేయడానికి కేంద్ర మంత్రి అంగీకరించారని శ్రీ చొక్కారావు పేర్కొన్నారు.

రైతులకు ఋణ సౌకర్యాలు, ఎరువుల సరఫరా చేసే బాధ్యతను జిల్లా కలెక్టర్లకు ఇవ్వడం జరిగిందని, రాబీపంట కాలంలో అధిక మొత్తంలో ఆహారధాన్యాల ఉత్పత్తి కార్యక్రమంలో వివిధ శాఖల సమన్వయానికి ఏర్పాట్లు చేయడం కూడా జరిగిందని మంత్రి తెలియజేశారు.

"బుదాకో బోర్డు" ఏర్పాటు విషయంలో త్వరితగతిన నిర్ణయం ప్రకటించవలసిందని తాము శ్రీ జగజీవన్‌రామును కోరామని అయన చెప్పారు. విదేశాలలో మార్కెట్ వున్న తక్కువ గ్రేడు పొగాకును సెట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కొనేటట్టు చేయాలని, పొగాకు వివిధ గ్రేడులకు, ధరలను ప్రకటించాలని కూడా తాము శ్రీ జగజీవన్‌రామును కోరామని శ్రీ చొక్కారావు చెప్పారు.

రాజమండ్రిలో శ్రీ ఎస్.ఎ.ఎస్. రామేశ్వరరావు పదోన్నతి

రాజమండ్రి, నవంబర్ 30— పద్నుగురు పదోన్నతి పొందిన ఉద్యోగుల సమీకరణకోసం జీవితాన్ని బలిచేసిన రాష్ట్ర యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్.ఎ.ఎస్. రామేశ్వరరావు పదోన్నతి పురస్కరించుకుని రాజమండ్రి విద్యుత్ ఉద్యోగం సంఘంవారు నేడు రాజమండ్రిలో 600 మందికిపైగా పేదలకు అన్నదానం చేశారు.

న్యూఢిల్లీ, నవంబరు 30— కేంద్ర విద్యాశాఖలో మాజీ సీనియర్ అధికారి శ్రీ టి. ఎస్. కృష్ణమూర్తి నిన్న జినీవాలో గుండెపోటువల్ల మరణించారు. ఆయన వయసు 59 సంవత్సరాలు.

భద్రాచలం హుండీలో 40 వేల రూపాయలు

భద్రాచలం, నవంబరు 29—భద్రాచలం శ్రీ సీతారామచంద్ర దేవస్థానం హుండీలను నేడు తెరచి చూడగా పందరూపాయలకట్టలు తప్పిపోయాయి.

మొత్తం లెక్కించి చూడగా 40 వేల రూపాయలు వున్నాయి.

పుస్తకాలు

నాలుగు నవలలు

ఈ వారం సమీక్షిస్తున్న నాలుగు నవలలు రెండు ప్రసిద్ధ వార పత్రికలలో సీరియల్‌గా వెలువడినవి. ప్రకాశకుల దృష్టిలోనే కాకుండా వాచకుల దృష్టిలో కూడా నిత్యలో నవలలకు ఒక ప్రత్యేక స్థానంలోనాయి. వాటిపట్ల ఒక విధమైన అభిమానం ఏర్పడిందన్న అంశం కాదనగినది కాదు.

అయితే, సీరియల్‌గా వెలువడే తమ నవలలద్వారా పాఠకుల అభిమానాలను సంపాదించుకొనడంతో పాటు, సామాజిక స్పృహలో కొన్ని రచనలు చేయవలసిన బాధ్యతను ఏ మేరకు నెరవేర్చగలుగుతున్నారు మన్నది రచయితలు ఎవరికివారు ఒక సారి అలోచించుకొనడం మంచిదేమో!

తనాలుగు నవలలలో మూడింటిని ఇద్దరు ప్రసిద్ధ రచయిత్రులు రచించగా వాటిలో నవల ఒక 'డాక్టరీ రచయిత' కలంను

'ఆర్థిక, ప్రణాళికా విధానాలను తిరిగి రూపొందించాలి'

ప్రభుత్వానికి జనసంఘ్ కార్యవర్గం విజ్ఞప్తి

జమ్ము, నవంబరు 30— దేశంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున నెలకొని వున్న ఆర్థిక మాంద్యాన్ని తొలగించే నిమిత్తం ఆర్థిక, ప్రణాళికా విధానాలను తిరిగి రూపొందించాలని అఖిల భారత జనసంఘ్ వర్కింగ్ కమిటీ రెండవ రోజు సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

వ్యవసాయానికి, పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తికి, పరిశ్రమల వికేంద్రీకరణకు, పొదుపును ప్రోత్సహించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ తన తీర్మానంలో కోరింది.

ప్రణాళికలను తిరిగి రూపొందించాలని కోరుతూ జనసంఘ్ ఉద్యమం ప్రారంభించనున్నట్టు తీర్మానంలో పేర్కొన్నారు.

ఎన్నికల సంస్కరణలపై పార్లమెంటరీ కమిటీ ఎకగ్రీవంగా చేసిన మూడు తీర్మానాలను వెంటనే అమలు జరపాలని వర్కింగ్ కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. లేనిపక్షంలో ఈ సమస్యపై ప్రతిపక్షాలతో ప్రచార తరహా పెట్టిన సమావేశాన్ని బహిష్కరించాలని ప్రతిపక్షాలను కోరింది.

భారత ఆర్థిక వ్యవస్థలో తీవ్ర ఆర్థిక మాంద్యం ఏర్పడిన విషయం విస్పష్టమౌతూంటే పరిశీలకులను తెలుసనని కమిటీ తన తీర్మానంలో పేర్కొన్నది.

ఈ క్రమాదాన్ని సరిదిద్దుకోవడానికి త్వరగా చర్యలు తీసుకొనకపోతే, పెద్ద ఎత్తున నిరుద్యోగం, లేఆఫులు, పరిశ్రమల మూసివేత వంటి పరిస్థితులు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఏర్పడగలవని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది.

స్మగ్లర్లను అరెస్టు చేయడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అరికట్టగలిగినట్లు ప్రభుత్వం చేస్తున్న వాదనను కమిటీ ప్రస్తావిస్తూ, ఇది పూర్తిగా తప్పు అంచనా అంటోన్నది.

ఈ ఏడాది ఇండియా గోధుమ దిగుమతులు

75 లక్షల టన్నుల మేరకు వుండవచ్చునట

లండన్, నవంబరు 30 — ఇండియా ఈ ఏడాది 60 నుంచి 75 లక్షల టన్నుల గోధుమను దిగుమతి చేసుకొనవలసి వుంటుందని అంతర్జాతీయ గోధుమ మండలి అంచనా వేసింది.

ప్రపంచంలో ఈ ఏడాది గోధుమ ఉత్పత్తి (వైనాను మినహాయించి) 3250 లక్షల టన్నులు వుండవచ్చునని, కడచిన సంవత్సరం ఉత్పత్తి 3420 లక్షల టన్నులని ఆ మండలి పేర్కొన్నది.

ఆసియన్ దేశాలు ఏడాది పెద్ద ఎత్తున గోధుమ దిగుమతి చేసుకొనవలసి వుంటుందని ఆ కమిటీ అంచనా వేసింది.

ఇండియాకు నౌకల విక్రయానికి తూర్పుజర్మనీ సమ్మతి

న్యూఢిల్లీ, నవంబరు 30— ఇండియా నౌకల అవసరాలను తీర్చడానికి వచ్చే అయిదేళ్లలో నాలుగు, అయిదు నౌకలను విక్రయించడానికి తూర్పు జర్మనీ తన సంసిద్ధత తెలియజేసింది.

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి.పి. భట్టాచార్యతో తూర్పుజర్మనీ ప్లానింగ్ కమిషన్ మంత్రి డాక్టర్ కార్ల్ గ్రున్‌హేడ్ కలుసుకొన్నప్పుడు ఈ వివరం చెప్పారు.

ఈ మంత్రుల చర్చలు ఉభయ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పెంపొందించుకొనే విషయాన్ని గురించి చర్చించాయి.

రానున్న అయిదేళ్లలో ఐ జే జ్యాన్ని అభివృద్ధిచేసుకొనడానికి రెండు దేశాలూ అంగీకరించాయి.

పల్లెలు - బస్తీలు

నెల్లూరు

ఇటీవల స్థానిక వి ఆర్. హైస్కూల్ ఆవరణలో శ్రీ పి. చెంచయ్య అధ్యక్షతన జిల్లా హిందీ పండితుల సమావేశం జరిగినది. సమావేశంలో సంఘాన్ని ఏర్పరచారు. శ్రీ పుట్ల విశ్వయ్య అధ్యక్షులు, శ్రీ వై. కె. జి. కృష్ణమూర్తులు ఉపాధ్యక్షులు, శ్రీ పరుణ సుబ్బరాం కార్యదర్శి, శ్రీ కె. శ్రీహరినాయుడు, శ్రీ దొనెపర్తి రమణయ్యను ఉపకార్యదర్శులుగా ఎన్నుకొన్నారు.

రాజోలు

తూర్పు గోదావరి జిల్లా రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షులు, తాలూకా కళా సమితి స్థానికులు శ్రీ పిల్లి కొండయ్య కేంద్ర ప్రభుత్వం ఎమ్యూకేషనల్, పోస్టల్ మెకానిక్ జిల్లా అర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా తాసన సమ్మేళనం శ్రీ గెద్దాం మహాలక్ష్మి అధ్యక్షతన తాలూకా కళాసమితివారు ఇటీవల ఆయనను సన్మానించారు. శ్రీ తిడమల సుబ్బారావు సభను ప్రారంభించారు. శ్రీ దుసుమల దానిరాజు, శ్రీ కొండయ్య కళాభిమానులు కొనియాడారు. శ్రీ గుబ్బల మాధవమూర్తి సన్మానపత్రాన్ని సమర్పించారు. అందాడేట పేటలో సంఘం సంఘం రూ. 216 నగదు, సూతన వస్త్రాలను బహుమానించారు.

భీమవరం

ఇక్కడకు సమీపాన ఆకు మైళ్లలో వున్న యిండుగుంటి గ్రామంలో ఎనభై జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఇటీవల వైభవంగా జరిగాయి. శ్రీ చెరుకువాడ రామరాజు జాతీయ జెండా కార్యక్రమంలో కార్యక్రమం ప్రారంభమైనది. విద్యార్థులు, పద్యార్థినుల ఆటలపోటీలు, వ్యాసరచన వక్తృత్వం పోటీలను నిర్వహించారు. బహిరంగసభను శ్రీ చెరుకువాడ సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. డాక్టరు ఎస్. ఏ. కె. సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

అమలాపురం

ఇటీవల జ సంఘం మండలి కమిటీకి ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: డాక్టరు ఇ. వి. శంకరం, ఉపాధ్యక్షులు: శ్రీ ఎ. పి. ఆర్. నాయుడు, శ్రీ రవణం రామకృష్ణ, నెల్లి కరీ: శ్రీ ఎన్. రామచంద్రమూర్తి, జాయింట్ సెక్రటరీ: శ్రీ డి. వి. చైతన్యం, శ్రీ ఎన్. సత్యనారాయణ. కోశాధికారి: శ్రీ నూలు సుబ్బారావు. ప్రాంత ప్రతినిధి: శ్రీ బులుసు సత్యనారాయణ.

నీతి, నిజాయితీ, సేవాభావంలో సర్వే

నరసరావుపేట రోటరీ క్లబ్బు ఆధ్వర్యాన బహుమతులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, నవంబరు 30— రోటరీ డిస్ట్రిక్టు 315 గవర్నరు శ్రీ జి. ఎస్. కె. అయ్య ఇటీవల గుంటూరు జిల్లా నరసరావుపేటకు వచ్చిన సందర్భంగా స్థానిక ఎస్. ఎస్. ఎస్. కాలేజి ఆడిటోరియంలో సభ జరిగినది. సభకు శ్రీ ఎం. వి. ఎల్. కృష్ణ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ డి. వి. ఎస్. ఆర్. మూర్తి నివేదికను చదివారు. గవర్నరు స్థానిక రిప్రజెంటేటివ్ డాక్టరు జానయ్యోహనరావు నూతన సభ్యులచేత ప్రమాణస్వీకారం చేయించారు.

పట్టణంలో సర్వే జరిపి ఉన్నత వ్యక్తులలో సేవాభావంతో, నీతి నిజాయితీతో విధులను నిర్వహించిన ఉత్తములు ప్రభుత్వ హోస్టల్ సభ్యులు చదూరి సరోజిని ఆర్. టి. సి. డిపో డ్రైయింగు చేకీ రసూల్, కండక్టరు సబ్బుచ్ నబి, మునిసిపల్ వాటరీ సెప్టిక్ శ్రీ రేపల్లి గురవయ్య, పోలీస్ కానిస్టేబుల్ శ్రీ కె. శాంపన్, విద్యుద్ధక్తి శాఖ ఉద్యోగులు శ్రీ బి. వి. కృష్ణారెడ్డి, పఠాన్ లాల్ సాహెబ్, పి. డబ్ల్యు. డి. ఉద్యోగి శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి గార్లకు కృతజ్ఞతా పత్రాలు శ్రీ అయ్య బహూకరించారు.

డాక్టరు బి. పూర్ణచంద్రరావు గవర్నరుకు పరిచయం చేశారు. సందేశాలను కె. వెంకటేశ్వర్లు చదివారు. శ్రీ వి. రవీంద్రనాథ్ అతిథి సందేశాలతో సభ ముగిసినది.

విద్యార్థి సంఘం

నరసరావుపేట, నవంబరు 30— స్థానిక ఎస్. ఎస. ఎస్. కాలేజి విద్యార్థి యూనియన్ ప్రారంభోత్సవం ఇటీవల కళాశాల పాలకవర్గం ప్రెసిడెంట్ శ్రీ కె. కాశీరామారావు అధ్యక్షతన జరిగినది. "కదులుతున్న జాత్యాల పాఠ్యాంశాలు" ముఖ్యతిథిగా పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ కె. వి. రమణయ్య విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి అలవరచుకోవలెనని కోరారు. వినోద కార్యక్రమాలు జరిగాయి.

ప్రధాని జన్మదినోత్సవం

నరసరావుపేట, నవంబరు 30 — జిల్లా గ్రంథాలయ సంస్థ బ్రాంచి లైబ్రరీవారు శ్రీమతి రామదేవమ్మ బ్రహ్మానందరెడ్డి కళాశాలలో స్టూడెంట్స్ యూనియన్ సహకారంతో భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జన్మదినోత్సవాన్ని ఇటీవల జరిపారు.

సభకు ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు లంకా సత్యనారాయణ, కె. సుబ్బారెడ్డి, టి. రాజు ఉపన్యసించారు. లైబ్రరీ టి. రాఘవరావు స్వాగతం పలికారు. శ్రీ ఎస్. నరసిమారెడ్డి చివరలో వందన సమర్పణం చేశారు. ప్రదర్శన సు శ్రీ నండ్యాల నాగిరెడ్డి ప్రారంభించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై అంతర్రాష్ట్ర వివాదాలు

—వంద ప్రాజెక్టులు మంజూరుకాని పరిస్థితి

న్యూఢిల్లీ, నవంబర్ 30—అంతర్రాష్ట్ర వివాదాల మూలంగా వంద ఇరిగేషన్ ప్రాజెక్టులు కేంద్ర జల విద్యుత్ కమిషన్ ఎజెండ అనంపూర్తిగా పడి వున్నాయి.

వీటిలో 50 గోదావరి నదికి, 25 కావేరి నదికి, 25 నర్మదా నదికి సంబంధించినవని అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

గోదావరిపై ఎగువన వున్న ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి వెనుక వున్నాయి.

ఒరిస్సాలో బహుదానదిపైవున్న బహుళార్థ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా చీఫ్ ఇంజనీర్లమధ్య చర్చలు జరుగుతున్నాయి.

సంగ్రహ వార్తలు

సూడాన్ ప్రెసిడెంట్ బొంబాయి ఆగమనం

బొంబాయి, నవంబరు 30—సూడాన్ ప్రెసిడెంట్ గఫార్ మహమ్మద్ నిమేరి పూనానుంచి ప్రత్యేక విమానంలో నేడిక్కడకు వచ్చారు.

ఆయన కు విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ శ్రీ అలియావర్ జంగ్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

కిసింజర్ టోక్యో రాక

టోక్యో, నవంబర్ 30—అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ పీకింగ్ నుంచి స్వదేశం తిరిగివెళుతూ నిన్న ఇక్కడకు వచ్చారు. ఆయన వాషింగ్టన్ బయలుదేరడానికి ముందు జపాన్ విదేశాంగ మంత్రి టోషియోకికిమురాను కలుసుకుంటారు.

మలేసియాలో అణువిద్యుత్ కేంద్రం

కౌలాలంపూర్, నవంబర్ 30—మలేసియాలో అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పడానికి తోడ్పడగలమని ఇండియా సూచన ప్రాయంగా తెలియజేసింది.

చైనాతో రష్యా సంబంధాలు

దుషాంబే, నవంబర్ 30— చైనాతో సాధారణ సంబంధాలు నెలకొల్పుకొనడానికి సోవియెట్ యూనియన్ సిద్ధంగా వున్నదని ప్రెసిడెంట్ బ్రెజ్నేవ్ నిన్న ఇక్కడ చెప్పారు.

తీపి తినండి, కాని ఎప్పుడూ కాదు!

న్యూఢిల్లీ, నవంబరు 30— దంత క్షయం ఎక్కువగా వంటదార తింటే రాదు. ఎక్కువ దఫాలుగా తింటే వస్తుంది.

అమెరికా జాతీయ దంత పరిశోధన సంస్థకు చెందిన డాక్టర్ విలియమ్ టోవెల్ జరిపిన విస్తృత పరిశోధనలలో ఈ విషయం వెల్లడియింది.

రోజూ మూడుసార్లు భోజనంలో ఎంతయినా చక్కెర వాడండి. ఇబ్బందిలేదు. కాని రోజంతా స్వీట్స్ తింటూ వుంటే, అలాంటివారికి దంతాలకు సంబంధించిన జబ్బులు అధికంగా వస్తాయని డాక్టరు టోవెల్ తెలియజేశారు.

వ్యాపారంలో అవినీతిపై జయప్రకాశ్ పోరాటం

పాట్నా, నవంబర్ 30—వ్యాపారంలో అవినీతిని రూపుమాపడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని కొత్త ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్టు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

తన నివాస గృహంలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ జయప్రకాశ్, ఏ రాజకీయ ఎజెండా కూడా గట్టుగా విరాళాలు ఇవ్వవలదని పెద్ద వ్యాపార సంస్థలను, వారి శ్రామిక సంస్థలను కోరనున్నట్టు తెలియజేశారు.

వారు ఆ విధంగా చేయనిపక్షంలో వారి విషయంలో ఏం చెయ్యాలన్నది తరువాత ఆలోచిస్తాము. అయితే, ఆ వ్యాపార సంస్థల వ్యాపారం స్తంభించేట్టు చేయడమో, లేదా వారిని బహిష్కరించడమో చేయడం జరుగవచ్చునని ఆయన సూచించారు.

ఆందోళనలో కొత్త ద్వారాలు తెరువాలని భావిస్తున్నట్టు శ్రీ జయప్రకాశ్ చెప్పారు. అయితే, కొత్త పోరాటం ప్యూహాన్ని తయారుచేయడానికి కొంతకాలం పట్టవచ్చునని ఆయన అన్నారు.

సంతాన్ హాస్పిటల్

డా॥ కె. ఎస్. సయని
M. A. M. S. (Punjab)
శ్రీ, పురుషుల వంధ్యత్వసములో
స్పెషలిస్టులు

దేశదేశంతటా మా సలహాను తీసుకొని సంతానములేని వేలాది దంపతులు ప్రయోజనం పొందారు. స్త్రీలకు పరీక్ష చేయటానికి వారితోపాటు నర్సులను తీసుకువస్తారు. మరిలీపట్నంలో మమ్ము కలుసుకొని మీరు యీ సదవకాశమును ఉపయోగించుకోండి.

హైదరాబాద్
శ్రీయి శ్రీనివాసనిలయం, హబ్సిగూడ. సికింద్రాబాద్ ఉప్పల్‌రోడ్, సర్వే ఆఫ్ ఇండియా లేదా నోరాలసీ, బస్సు: రూట్లు నెం. 18 సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి కోఠీమండి బస్ రూట్ 92.

ప్రోగ్రాం: 12-12-74 నుంచి 21-12-74 వరకు & 30-1-75 నుంచి 10-2-75 వరకు

విజయవాడ
శ్రీ రాజేశ్వరి నిలయం, పోస్టాఫీసు రోడ్, రామచంద్రనగర్, మేరీస్టెల్లా స్కూల్ కళాశాల ఎదురుగా, ఎదుట, విజయవాడ-3.

ప్రోగ్రాం: 25-12-74 నుంచి 4-1-75 వరకు, 18-2-75 నుంచి 23-2-75 వరకు

నెల్లూరు
హౌస్ నెం. 23/445, పడాపేట, మద్రాసు బస్టాండ్, నెల్లూరు-1

ప్రోగ్రాం: 29-11-74 నుంచి 8-12-74 వరకు, 1-1-75 నుంచి 10-1-75 వరకు

ఢిల్లీ (హెడ్ ఆఫీసు)
29-ఎ, ఫ్రెండ్స్ కాలనీ, కరోల్‌బాగ్ ఢిల్లీ-5. ఫోను: 565252

ప్రోగ్రాం: 17-1-75, 27-1-75 మరియు 18-4-75 నుంచి 26-4-75 వరకు.

సమయాలు: ఉ॥ గం. 10.00 ల నుంచి మా॥ గం. 4.00 ల వరకు

పైన అన్ని కేంద్రములకు సంవత్సరమంతటా వారు వస్తారు.

PRAVIN INDIA

బ్యాంకుల బుణాలు అందని ప్రకాశంజిల్లా రైతులు పాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, నవంబరు 30— ప్రకాశం జిల్లాలోని ప్రజలు, రైతులు స్థానిక బ్యాంకుల నుంచి వ్యవసాయిక, వ్యాపార బుణాలను స్వీకరించడంలో నానాకష్టాలకు గురిఅవుతున్నారు.

